క్లుప్తంగా

సకల జనులు సుభిక్షంగా ఉండాలి : నీలం



స్వామిని దర్శించుకున్న అనంతరం అర్చకులతో నీలం మధు

పటాన్‌చెరు టౌన్: సకల జనులు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీ వరెడ్డి సూచించారు. శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అర్హులకు అం దజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ సుధాక ర్‌రెడ్డి, మల్లన్న, ఖాసీం, అల్లాబక్షు, అర్జున్, బాబూరావు, ఏశప్ప, సంజీవ్, తదితరులు ఉన్నారు.

దత్తగిరిలో మైనంపల్లి హన్మంతరావు పూజలు



దత్తగిరిలో పూజలు చేస్తున్న హన్మంతరావు తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లాలో ఆధ్యా త్మిక క్షేత్రంగా బాసిల్లుతున్న బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆశ్రమానికి రాగా ఆశ్రమ నిర్వాహకులు ఘన స్వాగతం పలి కారు. అనంతరం జ్యోతిర్లింగాల వద్ద అభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి తదితర పూజలు చేసి మొక్కులు చెల్లించుకు న్నారు. కార్యక్రమంలో అర్చకులు, నిర్వాహ కులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం



అభయాంజనేయ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

నారాయణఖేడ్: పట్టణంలోని సిరూర్ కాలనీ.. అభయాంజనేయ స్వామి ఆలయంలో శుక్ర వారం నాల్గవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేకం, హారతి అనంతరం హోమం, శివపార్వ తుల కల్యాణోత్సవం, రాత్రి దీపోత్సవ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గురుజ్యోషి ఈ సందర్భం గా గుడిలో చేపడుతున్న కార్యక్రమాలు కార్తీక మాస విశేషాలను భక్తులకు తెలిపారు. కార్యక్ర మంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సదాశివపేట(సంగారెడ్డి): విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, లైన్‌ల మర మ్మతు కోసం శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఫయాజ్‌నగర్, లక్ష్మీకాంప్లెక్స్, బసవేశ్వర మందిరం, పాతకేరి, హట్కర్‌పేట, పిట్టలకేరి, రహమత్‌నగర్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కల్యాణం..కమనీయం



కేతకీలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, అధికారులు



తిలకిస్తున్న భక్తులు

వేదపండితుల మంత్రోచ్ఛరణములు, మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామస్మరణముల నడుమ కేతకీ సంగమేశ్వర ఆలయంలో పార్వ తిపరమేశ్వరుల కల్యాణం కమనీయంగా సాగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా మండపాన్ని సుందరంగా అలంకరించారు. పార్వతి పరమే శ్వరుల విగ్రహాలు ఉంచి కల్యాణ వేడుక చేశారు. విఘ్నేశ్వరుడి పూజతో తంతు ప్రారం భించారు. ఆలయ అధికారులు పట్టువస్త్రా లను అందించారు. అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానం నిర్వహించారు. ఓం నమఃశి వాయ అంటూ భక్తుల శివనామస్మరణ సాగింది. వేడుకను చూసేందుకు భారీగా భక్తులు తరలి వచ్చారు.

– ఝరాసంగం(జహీరాబాద్):

ఇంటింటా సమగ్ర సర్వే



నాగధర్‌లో సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలో శుక్ర వారం ఇంటింటా సమగ్ర సర్వే జరిగింది. ఇన్‌చార్జి ఎంపీడీఓ సంగ్రామ్, ఎంపీఓ శ్రీనివాస్ సర్వేను పరిశీలించారు. ప్రతి ఇంటా సర్వేలో పూర్తి వివరాలు అందజేసి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పం చాయతీ సెక్రటరీలు కృష్ణాచారి, రాజు, పవన్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

బ్రిడ్జికి మోక్షమెప్పుడో?

- రెండేళ్లయినా అసంపూర్తిగా దర్శనం
- ఇబ్బందుల్లో తంగడపల్లి, సూరారం, మద్దికుంట తదితర గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు



అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిని పరిశీలిస్తున్న నాయకులు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): తంగడపల్లి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. రెండేళ క్రితం రూ 2.75 కోట్లతో ప్రారంభించినా నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపో యింది. అప్రోచ్ రోడ్డు కోసం ప్రతిపాదనలు పం పడమే ఆలస్యానికి కారణమని తెలుస్తోంది. కాగా తంగడపల్లి, సూరారం, మద్దికుంట వివిధ గ్రామాలకు చెందిన వారు రాకపోకలకు గాను గత ప్రభుత్వ హయాంలో ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించారు. మిగితా పనులు పూర్తి చేయించి అందుబాటులోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికై నా మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు నాయకులు కోరుతున్నారు.

అప్రోచ్ రోడ్డుకు అనుమతులొస్తే..

బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్డు కోసం ప్రతిపాద నలు పంపారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. అప్రోచ్ రోడ్డు కోసమే నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.

– రామకృష్ణ, డీఈ ఆర్‌అండ్‌బీ సంగారెడ్డి

ప్రయాణికుల పాట్లు

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీ వాటర్‌ట్యాంక్ వద్ద గతంలో కాలనీవా సుల కోసం బస్టాండ్ నిర్మించారు. బస్సు, ఆటో కోసం వారు ఇక్కడే వేచి ఉంటారు. కొద్దిరోజుల క్రితం బస్టాండ్ ఎదుట మట్టికుప్పలు పోశారు. దీం తో ఈ ప్రాంతం పూర్తి కనిపించకుండా పోయిం ది. బస్సులు, ఆటోవాలాలు ఆపడం లేదని ఇబ్బం దులు పడాల్సి వస్తుందని ప్రయాణికులు తెలి పారు. ఇప్పటికైనా దాన్ని తొలగింపజేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు):



బస్టాండ్ ఎదుట మట్టికుప్పలు

ఆటో సౌకర్యం కల్పిస్తా : బీఆర్‌ఎస్ నేత

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మండలం మంబాపూర్ లోని పేద విద్యార్థులు రోజూ నాలుగు కిలోమీటర్లు వెళ్లి చదువులు కొనసాగించా ల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని కలిసి విన్నవించారు. స్పందించిన ఆయన పేద విద్యార్థు లకు ఆటో సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాజీ ఉపస ర్పంచ్ దయానంద్, విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయ కులు ప్రకాశ్ దయానంద్ లక్ష్మణ్ రాజు నాగరాజు సాయి ఎల్లయ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో గోవర్ధన్ రెడ్డి

ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా

డయల్ యువర్ డీఎంలో డీఎం మల్లేశయ్య

నారాయణఖేడ్: ప్రయాణికులు నివేదించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని డీఎం మల్లేశయ్య తెలిపారు. శుక్ర వారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్య క్రమానికి అనూహ్య స్పందన వచ్చింది.

1. గాజుల్పాడ్ మీదుగా కంగ్టికి బస్సును నడ పాలని గాజుల్పాడ్‌కు చెందిన ప్రయాణికులు కోరారు. తమ ఊరుమీదుగా కంగ్టికి బస్సును నడపాలని విజ్ఞప్తి చేశారు.
2. అదేవిధంగా అల్లాదుర్గం మండలం ముస్లా పూర్ వద్ద ఎక్స్‌ప్రెస్ రిక్వెస్ట్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలని, సిర్గాపూర్, తడ్కల్ మీదుగా కామారెడ్డి జిల్లా బాన్సువాడకు బస్సు నడపాలని స్థానికులు కోరారు. దీనికి స్పందించిన ఆయన తన పై అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరమయ్యేలా చూస్తానన్నారు.



ఫోన్‌లో మాట్లాడుతున్న డీఎం మల్లేశయ్య

రిజర్వేషన్ల కోసం కులగణన అవసరం

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

మిరుదొడ్డి(దుబ్బాక): జనాభా ఆధారంగా రిజర్వే షన్లు రావాలంటే కుల గణన జరగాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో శుక్ర వారం ఎన్యుమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పర్యవేక్షించారు. వారిని వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయం అన్ని కులాలకు దక్కాలంటే కులగణన సర్వే పకడ్బందీగా నిర్వహిం చా లని ఎన్యుమరేటర్లకు సూచించారు.

మర్యాదపూర్వక కలయిక

సిద్దిపేటజోన్: రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్త మ్‌కుమార్ రెడ్డిని సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరకుల శివప్ప శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా నాందేడ్, ముఖేడ్ నియోజకవర్గ ఎన్నికల బాధ్య తలు నిర్వహిస్తున్న శివప్ప నాందేడ్‌లో ఉత్తమ్‌ను కలిసి సన్మానించారు. అంతకు ముందు జహీరా బాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ముఖేడ్ కాంగ్రెస్ ఎం పీ అభ్యర్థి రవీంద్రనాథ్ చోహన్, ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంతరావు పాటిల్‌తో కలిసి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు స్వాగతం పలికారు.

మాజీ ఎంపీటీసీకి పరామర్శ

దౌల్తాబాద్(దుబ్బాక): దొమ్మాట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గన్నమనేని మోహన్‌రావు అన్న మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను వెంకటయ్య పరామర్శించారు.

చంద్రమౌళీశ్వర క్షేత్రంలో శతావధానం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని శ్రీలలిత చంద్రమౌళీశ్వరక్షేత్రం ఆవరణలో ప్రముఖ శతావ ధాని ఆముదాల మురళి ఆధ్వర్యంలో 18 నుంచి 20 వరకు శతావధానం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు పండరి రాధాకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా లలితాదేవి విగ్రహ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్టు తెలిపారు.

కార్మికుల సమ్మె.. దిగొచ్చిన కమిషనర్



కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ ఉమామహేశ్వర్‌రావు

మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర్‌రావు హామీతో కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం సమ్మె విరమించారు. పీఎఫ్, ఈఎస్‌ఐ డబ్బులు జమ చేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్య పరిష్కరించాలని కార్మికులు సమ్మె చేస్తున్నారు. కమిషనర్ సమ్మె శిబిరాన్ని సం దర్శించి సంఘం నాయకులు సాయిలు, మహిపాల్‌లో మాట్లాడారు. ఈఎస్‌ఐ, జీతా లకు సంబంధించిన చెక్కు రాసి ఇచ్చారు. పీఎఫ్ విత్‌డ్రా సమస్య వారంలోపు పరిష్క రిస్తామన్నారు. దీంతో కార్మికులు సమ్మె విరమించారు. శనివారం నుంచి విధులకు హాజరవుతామన్నారు.

– జహీరాబాద్ టౌన్:

కార్తీకం.. వైభవం



మంజీరాలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు



శారదాదేవికి పూజలు చేస్తున్న అర్చకుడు



దీపాలను నదిలో వదులుతున్న భక్తులు

న్యాల్‌కల్(జహీరాబాద్): కార్తీక పౌర్ణమి ఉత్స వాలు శుక్రవారం వైభవోపేతంగా నిర్వహిం చారు. రాఘవాపూర్-హుమ్నాపూర్ గ్రామాల శివారులో గల పంచవటి క్షేత్రం భక్తులతో సం దడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వేకువ జామున వచ్చిన భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అక్కడ నుంచి పం చవటి క్షేత్రానికి చేరుకొని శారదాదేవి, సాయిబా బా, వెంకటేశ్వర స్వామి, సూర్య భగవానుని ఆల యాల్లో దైవదర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ఆవరణలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య చండీహోమం నిర్వహిం చారు. అనంతరం క్షేత్రం, గంగాదేవి ఆలయం వద్ద ప్రమిదలు వెలుగించారు. పంచవటి క్షేత్రం లో గల పద్మవ్యూహంలో వేలాది దీపాలు వెలిగిం చారు. న్యాల్‌కల్‌లోని రామలింగేశ్వర, హన్‌మాన్ ఆలయాల్లోను ప్రమిదలు వెలిగించి పూజలు నిర్వ హించారు.



జహీరాబాద్: శివాలయం ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ఆలయాల్లో సందడి

జహీరాబాద్: పట్టణంలోని ఆలయాలు సందడిగా మారాయి. తెల్లవారు జామునే ఆలయాలకు చేరుకుని కార్తీక దీపాలను వెలిగించి దర్శించుకు న్నారు. భక్తుల రాకతో ఆలయాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం, సిద్ధేశ్వర ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. గురువారం రాత్రి పాండురంగ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రుక్మిణీ పాండురంగ స్వామివారి రథోత్సవం నిర్వహించారు.

పౌర్ణమి పూజలు

వటపల్లి (అందోల్): అందోల్ మండలంలో ఉన్న శివాలయాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్ సాన్ పల్లి శివాలయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు కార్తీక దీపాలు వెలిగించి పౌర్ణమి పూజలు నిర్వహించారు. పలు దేవాల యాలలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

కేతకీలో వెల్లివిరిసిన శోభ

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర ఆలయంలో కార్తీక శోభ వెల్లివిరిసింది. సాయంత్రం సమయంలో అమృతగుండంలో గంగాహారతి, దీపారాధన చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సునితాపాటిల్ కుటుంబ సభ్యులతో కలిసి దీపా రాధన చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



నీటిలో దీపాలు వదులుతున్న సునితాపాటిల్, కుటుంబ సభ్యులు

ఆశ్రమం.. ఆనందమయం

మునిపల్లి(అందోల్): కార్తీక పౌర్ణమి సందర్భం గా మక్తక్యాసారం ఆత్మానందాశ్రమంలో భక్తులు దీపోత్సవాన్ని నిర్వహించారు. శుక్ర వారం గురుమూర్తులు మదనానంద సరస్వతి స్వామి, భగద్భక్త పరాగ పూజ్య పాద రాజయోగి వెంకటస్వామి గురుమూర్తులకు భక్తులు, శిష్యబృందం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. హాజరైన భక్తులకు అన్నదానం గావించారు.



మనిపల్లి: మక్తక్యాసారం ఆశ్రమంలో గురుమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు